www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 18 ఆగస్టు 2023
5
చిత్తూరు



బీఎల్వోలు బాధ్యతగా విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బీఎల్వోలు బాధ్యతగా విధులు నిర్వహించాలని, ఎన్నికల విధులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ స్పష్టం చేశారు. ఓటర్ల రీ వెరిఫికేషన్ కార్యక్రమంపై నగరపాలక కార్యాలయంలో బీఎల్వోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా రీ వెరిఫికేషన్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో పక్కాగా చేపట్టాలన్నారు. బీఎల్వోలు నేరుగా ప్రతిఇంటికీ వెళ్లి ఓటర్ల జాబితా రీ-వెరిఫికేషన్ చేపట్టాలన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి బాధ్యతగా పనిచేయాలన్నారు. బిఎల్వోలు విధినిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్ వెరిఫికేషన్ జాబితా పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రభాకర్, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఏఎస్వో సౌందర రాజన్, ఎసీపీ రామకృష్ణుడు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

28న నగరికి రానున్న ముఖ్యమంత్రి

సిఎం సభను విజయవంతం చేయాలి: కలెక్టర్

అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జెసి

ప్రజాశక్తి- నగరి : ఈనెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి నగరి పర్యటనకు ఏర్పాట్లు పరిపూర్ణంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు విడివిడిగా అధికారులతో సమీక్ష నిర్వహించి సూచించారు. గురువారం ఉదయం నగరి మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్‌లో జాయింట్ కలెక్టర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, నగరి, కుప్పం ఆర్డీఓ సుజనా, శివయ్యలతో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధిత ఏర్పాట్లపై అన్నిశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 28న నగరి పట్టణంలో జగనన్న విద్యాదీవెన పంపిణీ కార్యక్రమానికి విచ్చేస్తున్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని వారికి కేటాయించిన పనులను పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహిద్దామన్నారు. పర్యటనకు సంబంధించి చేపట్టవలసిన బాధ్యతలను శాఖలవారీగా కేటాయించారు. కేటాయించిన విధులను ఆయా శాఖలు బాధ్యతతో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వర్తించాలన్నారు. సమీక్షా సమావేశం నిర్వహణకు మునుపు ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభకు, హెలిప్యాడ్ ఏర్పాటుకు నిర్ణయించిన స్థలాలను, వాహనాల పార్కింగ్ స్థలాలను నగరి ఆర్డీఓతో కలసి పరిశీలించారు. ఈకార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భవాని, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ కిరణ్మయి, డిఆర్డీఏ, మెప్మా, డ్వామా పిడిలు, తులసి, రాధమ్మ, గంగాభవాని, ఎస్ఈ పంచాయతీ రాజ్ చంద్రశేఖర్ రెడ్డి, డీఈఓ విజయేంద్ర రావు, బిసి సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖల డీడీలు రబ్బానీ బాషా, డాక్టర్ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష పిఓ వెంకట రమణారెడ్డి, ఆర్‌టిసి ఆర్ఎం జితేంద్ర నాథ్‌రెడ్డి, డిటిసి నిరంజన్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ కష్ణారెడ్డి, డిపిఓ లక్ష్మి, సమాచారశాఖ ఇన్‌చార్జి డిడి పద్మజ, ఎస్‌సి సంక్షేమ, సాధికారత అధికారి నరసింహులు, డిఎల్‌డిఓ రవి కుమార్, నగరి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామి రెడ్డి, నగరి తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నగరిలో సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి, ఎస్పీ

సభ, హెలిప్యాడ్ ప్రదేశాల పరిశీలన

ముఖ్యమంత్రి ఈ నెల 28వ తేదీన జగనన్న విద్యాదీవెన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి నగరికి విచ్చేయనున్న నేపథ్యంలో బహిరంగ సభ, హెలిపాడ్ ఏర్పాటుచేయనున్న ప్రదేశాలను ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశీల రఘురాంతో కలిసి జిల్లా కలెక్టర్ సంగిలి షన్మోహన్, ఎస్పీ రిషాంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ఈసమావేశాన్ని విజయవంతం చేయడానికి అన్నిశాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



హెలిప్యాడ్ పరిసరాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక అధికారి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు కల్పించాలనే లక్ష్యంతో పనిచేయాలని నిర్ణయించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా నిర్మించ తలపెట్టిన 40 వేల గృహాలను వెంటనే పూర్తి చేయాలని గహ నిర్మాణశాఖ ప్రత్యేక అధికారి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం డిఆర్డిఏ మీటింగ్ హాల్‌లో గృహనిర్మాణ శాఖకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు సంబంధించి రాష్ట్రంలో చిత్తూరు జిల్లా మొదటిస్థానంలో ఉందని, అదేవిధంగా కొనసాగాలని రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి ఈకార్యక్రమం త్వరలో ప్రారంభించనున్నారని చిత్తూరు జిల్లాకు సంబంధించి జిల్లా మంత్రులు ప్రారంభిస్తారని తెలిపారు. గృహ నిర్మాణాలతో పాటు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గహ నిర్మాణానికి సంబంధించి ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, డోర్లు, లోగో ఉండాలని అదేవిధంగా ఇండ్లకు సంబంధించి విద్యుదీకరణ పనులు, ప్రతి ఇంటికి ఒక లైటు ఉచితంగా చేయించాలన్నారు. 25 గృహ నిర్మాణాలు, ఆపై ఉన్న జగనన్న కాలనీలకు ఆర్చిల నిర్మాణం తప్పనిసరిగా చేయాలన్నారు. అప్రోచ్ రోడ్ల విషయంలో రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని అన్నారు. గృహ నిర్మాణ సముదాయాలలో ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరిగా చేపట్టాలని లేదంటే వర్షాకాలంలో కాలనీలలో మురికినీరు వచ్చే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరికి ఇంకుడు గుంత నిర్మాణం చేసి ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని వెంటనే మంజూరు చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. 458 లేఔట్లకు సంబంధించి 335 లేఅవుట్‌లో విద్యుదీకరణ పనులు పూర్తిఅయ్యాయని మిగతా కాలనీలలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ట్రాన్స్కో ఎస్ఈ శ్రీహరి తెలిపారు. గృహనిర్మాణాలు పూర్తి చేసుకున్న వారు దరఖాస్తు చేసిన 24గంటల్లో ఉచితంగా సర్వీస్ ఇవ్వడం జరుగుతుందని సాంక్షన్ లెటర్, ఆధార్ కార్డు, ఇంటిపట్టా ఇవ్వాలని అన్నారు. నీటి సరఫరాకి సంబంధించి మొత్తం 573 కాలనీలకు గాను 120 కాలనీలలో ఐదు లక్షలకు లోపల ఉండటం వల్ల నామినేషన్ పద్ధతిలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంబంధిత అధికారులు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ వారు అప్రోచ్ రోడ్ల నిర్మాణం లేఅవుట్లలో వెంటనే పూర్తి చేయాలని అదేవిధంగా ఆర్చిల నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. హౌసింగ్ పీడీ పద్మనాభం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆధ్వర్యంలో అన్ని శాఖల సమన్వయంతో గృహ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, ఇప్పటివరకు 38వేల గృహనిర్మాణాలు పూర్తి చేసుకోగలిగామని మరో రెండు వేల గహనిర్మాణాలు పక్షం లోపల పూర్తి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారితో పాటు పిడి పద్మనాభం, డ్వామా ఏపిడి వాణి, ఈఈపిఆర్ చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణశాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గృహనిర్మాణశాఖ ప్రత్యేక అధికారి

చెరకు రైతు బకాయిలు చెల్లించండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చెరకు రైతుల బకాయిలు చెల్లించకుండా చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీని లీజుకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ రైతు సంఘం కోర్టును ఆశ్రయించిన్నట్లు రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు నాయుడు, జయరాం నాయుడు, కొత్తూరు బాబు గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. వైఎస్ఆర్ ప్రభుత్వం చెరకు రైతుల బకాయిలు పూర్తిగా చెల్లించిన తరువాత షుగర్ ఫ్యాక్టరీని లీజుకు ఇవ్వాలని అలా కాకుండా ప్రైయివేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే చెరకు రైతులు బకాయిలు చెల్లించాలని కోరారు. జనరల్ బాడీ నిర్వహించి చెరకు రైతుల అభిప్రాయలను తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'అపోలో' లో ఘనంగా ఫస్ట్ గ్రాడ్యుయేషన్ డే



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న డాక్టర్ వినోద్ బట్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక అపోలో నాలెడ్జ్ సిటీలోని అపోలో కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ (వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ అనుబంధం)లో ఘనంగా మొదటి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపోలో యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ వినోద్ బట్, విశిష్ట అతిథిగా అపోలో నాలెడ్జ్ కార్యనిర్వహణ అధికారి నరేష్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యరంగంలో ఫిజియోథెరపిస్టులకు ప్రత్యేక స్థానం ఉందని, మందులతో నయం చేయలేని ఎన్నో వైకల్యాలను ఫిజియోథెరపీతో సరిచేయొచ్చని అన్నారు. అపోలో పట్టభద్రులైన ఫిజియోథెరపిస్టులు సామాజిక దక్పథంతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం డాక్టర్ వినోద్ బట్, డాక్టర్ ఆల్ఫ్రెడ్ జోసెఫ్ అగస్తిన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పట్టా ప్రదానం చేశారు

ఎస్ఐలకు సీఐలుగా ఉద్యోగోన్నతి



ఉద్యోగ్యోన్నతి పొందిన ఎస్ఐలను సన్మానిస్తున్న అడిషనల్ ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్న పలువురికి సిఐలుగా ఉద్యోగ్యోన్నతి కల్పిస్తూ కర్నూల్ రేంజ్ డిఐజి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న పలువురు ఎస్ఐలు సిఐలుగా ఉద్యోగ్యోన్నతి పొందారు. జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నిత్యబాబును గురువారం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ సిఐగా ఉద్యోగ్యోన్నతి పొందినందుకు చాలా సంతోషంగా ఉందని, డిటిసిలో పనిచేసిన కాలం నిరంతరం అంకిత భావంతో, నిబద్ధత, నిజాయితీతో పనిచేశారని తెలిపారు. సిఐగా వెళ్ళిన చోట ప్రజలకు సుధీర్ఘమైన సర్వీస్ చేస్తూ, ఎటువంటి రిమార్క్స్ లేకుండా పనిచేసి పోలీస్ డిపార్టుమెంటుకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఎస్‌బి డి.ఎస్పీ శ్రీనివాసరెడ్డి, డిటిసి డీఎస్పీ శ్రావణ్‌కుమార్, ట్రాఫిక్ డీఎస్పీ విష్ణు రఘువీర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్ఐలు మల్లికార్జున, రామకష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కట్టమంచి చెరువును పరిశీలించిన కమిషనర్

సత్వర చర్యలకు ఆదేశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కట్టమంచి చెరువులో చేపలు మతిచెందిన సంఘటనపై సత్వరం చర్యలు తీసుకోవాలని కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కట్టమంచి చెరువులో చేపలు మతి చెందాయని విషయం తెలుసుకున్న వెంటనే కమిషనర్ చెరువు వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మతి చెందిన చేపలను త్వరగా తొలగించాలని, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ వేయాలని అధికారులను ఆదేశించారు. చేపలు ఎందుకు మతిచెందాయో విచారించి కారణాలు తెలుసుకుంటామని అన్నారు. మత్స్యశాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఇలాంటి పరిస్థితులు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని అంశాలపై చర్చించారు. ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ పాల్గొన్నారు.



కట్టమంచి చెరువును పరిశీలిస్తున్న నగర కమిషనర్

సూచించండి..విమర్శలొద్దు..!

సోషల్ మీడియా ప్రచారంపై టీటీడీ ఛైర్మన్

50 రోజుల 'ఆపరేషన్'లో మూడు చిరుతలు పట్టివేత

ప్రజాశక్తి - తిరుమల

శేషాచలం అడవుల్లో తిరుమల నడకదారి సమీపంలో చిరుతలు సంచరించి ఓ చిన్నారిని బలి తీసుకోవడంతో గత కొన్ని రోజుల నుంచి భక్తుల్లో భయాందోళన నెలకొంది. ఈ నేపథ్యంలోనే టిటిడి ఫారెస్టు అధికారులు చిరుతలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలను గుర్తించి బోనులు అమర్చడంతో తాజాగా తిరుమలలో మరో చిరుత బోనులో చిక్కింది. అలిపిరి నడక దారిలో లక్ష్మి నరసింహ స్వామి ఆలయం దగ్గర అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో లక్షిత ఘటన జరిగిన రెండు రోజులకు చిక్కింది. నరసింహ స్వామి ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన బోన్‌లోనే మరో చిరుత చిక్కింది. గతంలో బాలిక పై దాడి చేసిన ప్రదేశానికి సమీపంలోనే బోనులో చిరుత చిక్కడం గమనార్హం. చిన్నారి లక్షితపై చిరుత దాడి చేసి చంపేసిన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం అనుమానాస్పద ప్రదేశాల్లో బోన్‌లను ఏర్పాటు చేసింది. ముఖ్యంగా చిరుతను బంధించేందుకు మూడు ప్రాంతాల్లో బోనులను ఏర్పాటు చేశారు. మోకాలి మిట్ట, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, 35వ మలుపు వద్ద బోనులను ఏర్పాటు చేయడం జరిగింది. 50 రోజుల వ్యవధిలో చేపట్టిన 'ఆపరేషన్ చిరుత'లో మూడు చిరుతలను అధికారులు బంధించారు.

తిరుమలలో చిన్నారి లక్షితను చిరుత చంపేసిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. బాలికను చంపేసిన రెండు రోజుల్లోనే ఆ చిరుతను అటవీ అధికారులు పట్టుకున్నారు. తిరుమల కాలిబాట మార్గానికి సమీపంలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. బాలికపై దాడి చేసిన ప్రదేశానికి సమీపంలోనే బోనులో చిరుత దొరికింది. బోనులో పడిన చిరుత ఆడదిగా అధికారులు గుర్తించారు. ఆ చిరుత చిక్కిన ప్రదేశానికి దగ్గరలోనే మరో చిరుత చిక్కడం గమనార్హం. చిరుతను ఎస్వీ జూ పార్క్ తరలించనున్నట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.



టిటిడి ఛైర్మన్ సమక్షంలో పట్టుబడిన చిరుతను జూపార్కుకు తరలిస్తూ...

సీసీ కెమెరాలతో నిఘా : టిటిడి ఈవో

తిరుపతి సిటీ: శేషాచల అడవుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా వన్య మగాల కదలికలను ఎప్పటికప్పుడు కనిపెట్టి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతి అన్నమయ్య సర్కిల్లోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులులు చిరుతలు వంటి వన్యమగాల వ్యవహార శైలిపై నిపుణులతో చర్చించామన్నారు. 15 సంవత్సరాల పైబడిన వారిపై అవి దాడి చేయబోవని తెలిపారు. భద్రతా చర్యలో భాగంగా ఇప్పటికే అనేక చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, టపాకాయలు వంటి శబ్దాలు వినిపించేలా చర్యలు తీసుకున్నామని, నడకదారి మార్గంలో ఇరుపక్కల ఫ్లడ్‌లైట్లు కాంతులను వెదజల్లేలా ఏర్పాటు చేశామని, సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఇప్పటికే మూడు చిరుతపులులను బంధించామని, ఒక దానిని పరిశీలించి అడవుల్లో విడిచి పెట్టామని, మరో రెండిటిని జూ పార్కులో నిపుణుల పర్యవేక్షణలో ఉంచామని, వాటికి సంబంధించిన పలు పరీక్షలు నిర్వహించామని, ఫారెస్ట్ అధికారులు, అందుకు సంబంధించిన అధికారుల సూచనలు సలహాలు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటారని తెలిపారు. కొన్ని వేల సంవత్సరాల నుంచే తిరుమలకు నడక మార్గం ఉందని, అక్కడ ఎలాంటి కంచె ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. రిస్క్ జోన్ అనేది రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా పరిధిలో ఉందన్నారు. అక్కడ కంచె ఏర్పాటు విషయమై ఫారెస్ట్ అధికారులకు విన్నవించామన్నారు, వారి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే 15 సంవత్సరాలు లోపు పిల్లలు ఉన్న వారిని మధ్యాహ్నం రెండు గంటల లోపు వరకు మాత్రమే అనుమతిస్తున్నామన్నారు. భక్తుల్లో కాస్త భయాన్ని తొలగించే ధైర్యాన్ని ఇచ్చేందుకే తోడుగా కర్రలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇది పులుల నుంచి రక్షణ కల్పించక పోయిన భక్తులకు ధైర్యాన్ని కలిగిస్తుందన్నారు. కానీ దీనిపైన సోషల్ మీడియాలో ఎగతాళి చేయడం సరైనది కాదని హితవు పలికారు. వన్య మగాల దాడులు బాధాకరమని, వాటి నుంచి భక్తులను కాపాడేందుకు సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ, ఎద్దేవా చేయడం మంచి పరిణామం కాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ టిటిడి కి సహకరించి భక్తులకు రక్షణ కల్పించేందుకు సహకరించాలన్నారు.

పులుల దాడి వెనుక గుట్టు విప్పాలి

ఎర్రస్మగ్లర్ల వ్యవహారం తేల్చాలి : ఎన్‌బి సుధాకర్‌రెడ్డి

తిరుపతి (మంగళం): తిరుమలలో చిరుత పులుల దాడుల వెనుక మర్మాన్ని అధికారులు వెల్లడించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తారు. మూడు రోజుల క్రితం ఆరేళ్ళ బాలికను పొట్టన పెట్టుకున్న పులి బోనులో చిక్కిందని అధికారులు చెప్పడంలో నిజం లేదన్నారు. శేషాచలం అడవుల్లో ఎర్ర చందనం స్మగ్లర్లు పేలుళ్ల సష్టించి పులులను భయ పెట్టడం వల్లనే అవి ప్రజల మధ్యకు వస్తున్నాయన్న ఆరోపణలపై అధికారులు నోరు విప్పాలని డిమాండ్ చేశారు. స్మగ్లర్ల వెనుక అధికార పార్టీకి చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారుల హస్తం ఉన్నందు వల్లే అధికారులు ఎవరూ మాట్లాడటం లేదని అనుమానం వ్యక్తం చేశారు. టిటిడి, అటవీశాఖ అధికారులు ఈ వ్యవహారంపై నిజాలు మాట్లాడటానికి భయపడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి జోక్యం చేసుకోవాలని సుధాకర్ రెడ్డి కోరారు.

స్మగ్లర్ల అలజడితోనే చిరుతలు : బిజెపి

శేషాచలం అడవుల్లో మాత్రమే దొరికే ఎర్రచందనం అక్రమ రవాణాలో అధికార పార్టీ నాయకులకు వాటాలు అందుతున్నాయని, అడవిలో వందల వేల సంఖ్యలో స్మగ్లర్లు ఉన్నారని పర్యవసానమే అడవిలో ఉండాల్సిన మగజాతులు బాహ్య ప్రపంచంలోకి వచ్చి దాడులకు తెగబడుతూ ప్రాణ నష్టం కలిగిస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిటిడి, అటవీ శాఖ అధికారులు మధ్య సమన్వయం కొరవడిందని, దీని పర్యవసానమే భక్తులపై చిరుతలు దాడి చేస్తున్నా పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఓవైపు చిరుతల సంచారంతో శ్రీవారి భక్తులు బిక్కుబిక్కుమంటూ శాశ్వత పరిష్కారం కోసం ఎదురు చూస్తుంటే, చేతికి కర్ర కూడా ఓ పరిష్కారమే అనడం ఎంతవరకు సమంజసమో టీటీడీ ఆలోచించుకోవాలన్నారు.


చేతి కర్రిచ్చి చేతులు దులుపుకున్నారు.

శ్రీకాళహస్తి : ఎన్నడూ లేని విధంగా తిరుమల నడక దారుల్లో చిరుతలు సంచరిస్తున్నాయని, చిన్నారులపై దాడులు చేస్తున్నాయని జనసేన జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ విమర్శించారు. కేంద్ర అటవీ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్నారి లక్షిత మృతి బాధాకరమని, టిటిడినే బాధ్యత వహించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కార్యదర్శి గోవిందప్ప

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరం శేషాపిరాన్ వీధిలోని సిఐటియు కార్యాలయంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మధు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి గోవిందప్ప మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, నామినీలకు ఉద్యోగాలు ఇవ్వాలని, 2015లో హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న జీతాలను ఇవ్వాలని, ప్రతి పంచాయతీకి పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచివరం సురేంద్ర మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అవుతున్నదని ఆయన విమర్శించారు. ఈనెల 23వ తారీఖున చిత్తూరు జిల్లాలోని అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈరాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా పంచాయతీ కార్మికుల పనిచేస్తున్నప్పటికీ సక్రమమైన జీతాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. నేడు నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, ఆదాయాలు పాతాళ పాతాళానికి పడిపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంగరాజు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ఒంటరిగా లేరని, వీరికి మద్దతుగా అనేక సంఘాలు నిలబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.చైతన్య, జ్యోతి, గిరిధర్ గుప్తా, జిల్లాలోని పంచాయతీ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి గోవిందప్ప

నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశంలో

పలు టెండర్లకు ఆమోదం



స్టాడింగ్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న నగర మేయర్ అముద

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో జరిగింది. నగర మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, జిఆర్.శ్రీకాంత్, సీ.శోభ, బి.పూర్ణచంద్రరావు సమావేశంలో పాల్గొన్నారు. ఈసమావేశంలో భాగంగా అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి పిలిచిన టెండర్లను ఎల్1గా నిలిచిన వారికి ఏల్ఓఏ జారీ చేయుటకు కమిటీ ఆమోదించింది. 14 విలీన పంచాయతీల్లో తాగునీటి బోరు మోటర్ల నిర్వహణకు, అత్యవసర మంచినీటి సరఫరా దష్ట్యా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం పిలిచిన టెండర్లలో ఎల్1గా నిలిచిన వారికి ఏల్ఓఏ జారీచేయుటకు కమిటీ ఆమోదించింది. అమత్ పథకం కింద అపెక్స్ కమిటీ, ఎంఓహెచ్యుడీ ఆమోదం తెలిపిన పనులకు స్టాండింగ్ కమిటీ ఆమోదం ముద్ర వేసింది. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ వెంకట ప్రసాద్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఏసీపీ రామకష్ణుడు, సీఎంఎం గోపి పాల్గొన్నారు.

దేశం కార్యకర్తలపై అక్రమ కేసులు



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా గొడవలు సృష్టించారంటూ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని టిడిపి రాష్ట్ర నాయకులు పాశం సునీల్‌కుమార్, మాజీ ఎంఎల్‌సి దొరబాబు అన్నారు. పుంగనూరు ఘటనలో ముద్దాయిలుగా చిత్తూరు సబ్‌జైల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలను గురువారం తెలుగుదేశం నాయకులు దొరబాబు, సునీల్ కుమార్, మాజీ మేయర్ కఠారి హేమలత పరామర్శించారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ అధికార పార్టీ దాడుల కారణంగా పోలీసులు గాయపడ్డారని, ఉద్దేశపూర్వంగా చంద్రబాబు పర్యటనను పోలీసులు అడ్డుకొనే ప్రయత్నం చేయడమే కాకుండా తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారన్నారు.

వైద్యం వ్యాపారంగా స్విమ్స్

టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాయలసీమకే కాకుండా రాష్ట్రానికే తలమానికమైన శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)వైద్యశాల రోజురోజుకి వైద్యం వ్యాపారంగా తయారైందని, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లా కాకుండా సూపర్ మార్కెట్‌లా తయారైందని టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్విమ్స్‌లో రోగులకు అడ్మిషన్లు జరగాలంటే స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు పైరవీలు చేస్తే గాని అడ్మిషన్లు దొరకని పరిస్థితి నెలకొందని విమర్శించారు. టీటీడీ స్విమ్స్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత చేసి అభివృద్ధి పనులు పైన శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా అని ప్రశ్నించారు. జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, బీసీ సెల్ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, పూతలపట్టు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్ లు పాల్గొన్నారు.

దేశాన్ని కాపాడుకుందాం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు పిలుపు



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం మతోన్మాదం పేరుతో రెచ్చగొట్టి అధికారంలో లేని రాష్ట్రాల్లో చిచ్చులు పెట్టి ప్రభుత్వాలను కూలత్రోసి అధికారంలో రావడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులైన ఆదాని, అంబానీలకు కట్టపెట్టడానికి మోడీ ప్రభుత్వం చాకిరి చేస్తున్నదని విమర్శించారు. లౌకిక ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని స్వేచ్ఛగా అమలుపరిచే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరొక్కసారి అధికారంలోకి రావడానికి చేస్తున్న ప్రయత్నంలో దౌర్జన్యాలు, రౌడీయిజం పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం, మైనింగ్, గ్రావెల్, డ్రగ్స్ మాఫియా, గంజాయి వ్యాపారాలు విచ్చలవిడిగా జరుగుతున్న అడిగే నాధుడే లేదని వాపోయారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తే, ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే వారిపై పోలీసులు కేసులు పెట్టి భయభ్రాంతులను చేస్తున్నారని మండిపడ్డారు.

రీసర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: అన్ని వర్గాల రైతులకు వివిధపథకాల ద్వారా ప్రభుత్వం చేయూత అందిస్తున్నట్లు మండల ఆర్బీకే అడ్వైజరి కమిటీ చైర్మన్ బలరామ్ రెడ్డి తెలిపారు. మండలంలోని అంబోధరపల్లి గ్రామ సచివాలయం పరిధిలో కొన్నిరోజుల క్రితం జగనన్న భూరక్ష - భూహక్కులో భాగంగా పంచాయతీ పరిధిలోని రైతులకు చెందిన భూములను రీసర్వే చేశారు. ఆ కార్యక్రమంలో భాగంగా గురువారం బలరామ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు కొత్తగా రీసర్వే పట్టాదారు పాసుబుక్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వంలో రైతులకు సచివాలయ పరిధిలోని 368మంది రైతులకు కొత్తగా పట్టాదారు పాసుబుక్‌లను అందజేయడం ఆనందకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సిఎల్.కష్ణారెడ్డి, వైసీపీ నేత లోకనాథరెడ్డి, వీఆర్ఓ హరిప్రసాద్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి- నగరి: జిల్లాలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, క్లాత్‌మిత్ర కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని చిత్తూరు పంచాయతీ అధికారికి ఎఐటియుసి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టి. కోదండయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ పనులు చేస్తూ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పనిచేస్తున్న కార్మికులకు జీతాలు సక్రమంగా చెల్లించకపోవడం దారుణమన్నారు. వీరి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఇక కైనా పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం చిత్తూరు పంచాయతీ అధికారి లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. వర్కర్లకు జీతాలు 4 రోజుల్లో చెల్లించకుంటే నగరి ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన దీక్ష చేపడుతామని హెచ్చరించారు. యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రన్, యేసు పాదం, దేశప్ప, రవి, గిరి, ఎలుమలై పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పచ్చని పల్లెలు

వర్సిటీ రెక్టార్ ఆచార్య అనురాధ

ప్రజాశక్తి- గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్-6 ఆధ్వర్యంలో నా దేశం.. నా మట్టి కార్యక్రమంలో భాగంగా వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎకె.వేణుగోపాల్ రెడ్డి లమొక్కలు నాటారు. మండల పరిధిలోని గుండ్లసాగరం పంచాయతీ పరిధిలో వర్శిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్-6 తరపున దత్తత తీసుకున్న గ్రామాల్లో మొక్కలు నాటడం, మెడికల్ క్యాంపులు చేపట్టడం, స్వచ్ఛత పరిశుభ్రత వంటి అనేక కార్యక్రమాలు చేపట్టి పంచాయితీ అభివద్ధికి సహకరిస్తామని అన్నారు. పల్లెలు పచ్చగా ఉంటేనే దేశం సిరిసంపదలతో ఉంటుందని, మొక్కలు నాటడం వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ చేపట్టాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎకె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని రూపుమాపాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ గ్రామాల్లో సైతం మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వైసి.రెడ్డి, డిఆర్‌ఓ మదనమోదన్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్.యశోద, యూనిట్6 ఆఫీసర్ డాక్టర్ ఎం.హరికష్ణ, యూనిట్ ఆఫీసర్లు డాక్టర జి.శైలమ్మ, డాక్టర్ శోభారాణి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ఎంఎస్.దుర్గాప్రవీణ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సర్పంచ్ నాగరాజన్, పాల్గొన్నారు.



హిందీ భాషలో శిక్షణ ఇవ్వాలి



ప్రజాశక్తి -నగరి: హిందీ భాషలో విద్యార్థులకు బాగా తర్ఫీదునివ్వాలని డీఈవో విజయేంద్రరావు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో డీఈవోను హిందీ టీచర్స్ యూనియన్ నాయకులు కలిశారు. ఆయనను దుస్సాలువలతో సత్కరించారు. ఈసందర్భంగా వారితో డీఈవో మాట్లాడుతూ హిందీ భాష జాతీయ భాష కనుక విద్యార్థులు ప్రావీణ్యత సాధించేలా బోధించాలన్నారు. నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌టీయూ జిల్లా అధ్యక్షులు నాగభూషణం, సీజడ్‌ఎల్ జయానందం, లీలాషాలిని, అరుణ, పద్మజ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఐఐఐటీకి మండల విద్యార్థులు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని ఎం.కొత్తూరు గ్రామ పంచాయతీకి చెందిన విద్యార్థులు ట్రిబుల్ ఐటికి ఎంపికయ్యారు. శనిపల్లి గ్రామం హేమగిరి కూతురు టి.వెన్నెల, రామచంద్ర గ్రామం సుజాత కూతురు అంజలిలు ఇడుపులపాయ యూనివర్శిటిలోని ట్రిబుల్ ఐటిలో సీటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వీరిని సర్పంచ్ ఆర్.రాజారెడ్డి ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ తన సొంత ఖర్చులతో ఇడుపులపాయకి తీసుకెళ్లి వదిలిపెట్టి వచ్చారు.

ఆరోగ్య కేంద్రాల్లోనే ప్రసవాలు చేసుకోవాలి



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఆరోగ్య కేంద్రాల్లోనే ప్రసవాలు చేసుకోవాలని జిల్లా వైద్యఅధికారి ప్రభావతి దేవి అన్నారు. గురువారం తుంబకుప్పం ప్రాథమిక వైద్యకేంద్రంలో తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మందులు నిల్వ ఉంచుకోవాలని గర్భిణులు, బాలింతలకు చిన్నపిల్లలకు వేసే వ్యాక్సిన్ క్రమంతప్పక వేయాలని సూచించారు. అలాగే గర్భాధారణ నిర్ధారణమైనప్పుడు నుంచి పరీక్షలు కొనసాగించి తల్లీబిడ్డ క్షేమం కోసం విధులు చేపట్టాలని, గ్రామీణ స్థాయిలో ఆరోగ్య, ఆశా వర్కర్లు క్రమం తప్పక క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామీణులకు మంచి ఆరోగ్యం అందించాలన్నారు. అనంతరం తుంబకుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ముంగర మడుగు గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. జిల్లా క్షయ అధికారులు వెంకటప్రసాద్, తుంబకుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చెంగల్రాయలు, డాక్టర్ శిరీష్, డిపిఎంఓ రవిప్రసాద్, సిహెచ్ఓ షమామ్, సీనియర్ అసిస్టెంట్ దాము, సిబ్బంది శరత్, హరికష్ణ బహస్పతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వేగవంతంగా పైకప్పు పనులు


ప్రజాశక్తి- కార్వేటినగరం: మండల కేంద్రం కార్వేటినగరం డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో మంజురైన సామాజిక ఆరోగ్యకేంద్రం (సీహెచ్సీ) నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం భవన నిర్మాణానికి మోల్డింగ్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా 50 పడకల ఆస్పత్రిని తీసుకొచ్చిన డిప్యూటీ సీఎంకు రుణపడి ఉంటామన్నారు. అనంతరం అధికారుల సమీక్షంలో మోల్డింగ్ పనులను ప్రారంభించారు. అలాగే ఆస్పత్రి ఆవరణాన్ని విశాలంగా ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, రోగులకు అన్ని రకాల మౌలిక సౌకర్యంగా ఉండేలా చూడాలని కోరారు.

పెండింగ్ ఉపాధి బిల్లులను చెల్లించాలి



ప్రజాశక్తి- పలమనేరు: మండల పరిధి జరిగిన ఉపాధి హామీ పనుల బిల్లులు పెండింగ్ ఉన్నవి వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్ రాజు డిమాండ్ చేశారు. గురువారం రూరల్ మండలంలోని శ్రీరంగరాజాపురం ఉపాధి హామీ పనుల కూలీలతో కలిసి స్థానిక ఎంఎన్ఆర్ ఈజీఎస్ భవనంలో కెవిపిఎస్‌తో కలసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 7,8 వారాలుగా పనులు చేసినా బిల్లులు రాక ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, చేసిన పనులకు పేస్లిప్పులు అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన ప్రతిఒక్కరికీ నూతన జాబుకార్డులు మంజూరు చేసి వంద రోజులు తక్కువ కాకుండా పని కల్పించాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రంను ఏపీఓకి అందజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారి ఈశ్వర్‌తో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కిండర్ కేర్ పాఠశాలను సందర్శించిన ఎంఈవో



ప్రజాశక్తి - పలమనేరు: మండలంలోని ప్రత్యేక అవసరాలకు సంబంధించిన పాఠశాలైన కిండర్ కేర్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిణి పి.లీలారాణి గురువారం సందర్శించారు. అనంతరం విద్యార్థులకు తయారు చేసిన మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతప్తిని వ్యక్తం చేశారు. పిల్లల హాజరు శాతాన్ని, ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. ప్రతివారం ఫీజియోథెరపీ అందరు విద్యార్థులకు అందాలని సూచించారు. పాఠశాల ఆవరణం చూసి సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి గీత పాల్గొన్నారు.

నూతన వధూవరులకు చెవిరెడ్డి పెళ్లి కానుక



ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతి రూరల్ మండలం సి.గొలపల్లికి చెందిన నూతన వధూవరులు విడుదల సుప్రియరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డిలకు చెవిరెడ్డి పెళ్లి కానుక అందజేశారు. వధూవరులకు పట్టు దుస్తులు, బంగారు తాళి బొట్టు, కాలి మెట్టెలు, తిరుచానూరు అమ్మవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అక్షింతలు తదితరాలతో కూడిన పెళ్లి కానుకను రూరల్ మండలం వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి గురువారం అందించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుల్లా భావించి పెళ్లి కానుకను అందజేయడం ఆనవాయితీగా వస్తోందని వైస్ ఎంపీపీ అన్నారు. ఈ నెల 20వ తేదీన వివాహ మహోత్సవం జరుగనుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి: యుటిఎఫ్



ప్రజాశక్తి- కుప్పం: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ యుటిఎఫ్ నాయకులు కుప్పం సబ్ ట్రెజరర్‌ను కలిసి విన్నవించుకున్నారు. గురువారం ట్రెజరర్‌తో యుటిఎఫ్ నాయకులు సమావేశమయ్యారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి గాలి సురేష్, మండల బాధ్యులు తులసీదాస్, మురళీధర్‌లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వత్తిరీత్యా ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యలను సైతం ట్రెజరరి అధికారికి వివరించామన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరినట్టు తెలిపారు.

ఆవిష్కరణల దిశగా అడుగులు

ప్రజాశక్తి- పలమనేరు: ఇన్స్పైర్ మనక్ నామినేషన్లు 2023-24పై ఎస్‌విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం గైడ్ టీచర్ల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా సైన్స్ అధికారి ఆర్‌వి రమణ మాట్లాడుతూ విద్యార్థులకున్న సమస్యలకు పరిష్కారం చూపడం, సమాజానికి మేలు చేసే ఆలోచనలకు రూపమివ్వడం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లోని సజనాత్మకతను వెలికి తీసేందుకు కషి చేస్తోందనీ, ఇది ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ ఆ వైపు వారిని నడిపిస్తుందన్నారు. వీటిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్‌టి) నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) పర్యవేక్షిస్తుందని తెలిపారు. జిల్లాలో 2023-24 ఇన్‌స్పైర్ నామినేషన్‌లను తప్పనిసరి చేయాలి. 2023-24 సంవత్సరానికి ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్స్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాజెక్ట్ నామినేషన్లను పూర్తిచేయాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి మూడు నామినేషన్లు ఈనెల 31 చివరి తేదీలోపు ఇన్స్పైర్ మనక్ సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఏపాఠశాలకు ఇలాంటి మినహాయింపు లేదని ప్రతిఒక్కరూ భాగస్వాములను కలిగి ఉండాలన్నారు. జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు సైన్స్ ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు కషి చేయాలన్నారు. డీఈవో సీ.విజయేంద్రరావు మాట్లాడుతూ ప్రతి పాఠశాల నుంచి తప్పనిసరిగా నామినేషన్లు చేయాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి, బాలసుందరం, ఆర్‌పిలు మోహన్‌రామ్, శ్రీనాథ్, నారాయణప్ప, సురేష్, మండలాల నుంచి వచ్చిన 160 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధైర్యపడకండి .. అండగా ఉంటాం: రేణుకా రెడ్డి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: అక్రమ అరెస్టులతో ఎవరూ అధైర్య పడవద్దని, టీడీపీ కుటుంబ సభ్యులంతా బాధితులకు అండగా ఉంటామని మాజీమంత్రి ఎన్.అమర్నాథ్ రెడ్డి సతీమణి రేణుకరెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల నిర్మాణాలను పరిశీలించే నిమిత్తం పుంగనూరుకు రావడంతో సమీప టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఘటనలో అక్రమ కేసులతో అరెస్టు అయిన బాధిత కుటుంబీకులను గురువారం పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబీకులకు భరోసా కల్పించడంతో పాటు మనోధైర్యాన్ని నింపారు.

అంతర్రాష్ట్ర మోటార్ సైకిళ్ల దొంగల అరెస్ట్

రూ.40 లక్షలు విలువ చేసే వాహనాలు స్వాధీనం



ప్రజాశక్తి- శాంతిపురం: అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగలను అరెస్టు చేసినట్లు పలమనేరు డిఎస్‌పి సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం రాళ్ళబుదుగురు పోలీస్‌స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో నేరస్తులను హాజరుపరిచారు. గురువారం రాళ్ళబుదుగురు సమీపంలోని బారామతి సర్కిల్ వద్ద రాళ్ళబుదుగురు ఎస్సై మునుస్వామి, గుడిపల్లి ఎస్సై శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా రాళ్ళబుదుగురు గ్రామానికి చెందిన షారుక్ (27), ప్రకాష్ (26) ఇద్దరూ ద్విచక్ర వాహనాల్లో వస్తు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీస్ సిబ్బంది వారిని వెంబడించి వారిని అరెస్టుచేసి విచారించడంతో నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. వారు వివిధ ప్రాంతాల్లో దొంగిలించిన రూ.40లక్షలు విలువచేసే 26 మోటార్స్ వెహికల్స్‌ను వారి నుండి స్వాధీనం చేసుకుని మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. అనంతరం నేరస్తుల ఇద్దరిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసును చేధించినందుకు ఎస్ఐలను, సిబ్బందిని అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



ప్రజాశక్తి- గంగవరం: కారు ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే మతి చెందిన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై ప్రతాపరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మదర్ థెరిసా కళాశాల దగ్గర పలమనేరు నుండి పుంగనూరు వెళుతున్న కారు ఢీకొనడంతో కళాశాల ముందు చిల్లర దుకాణం నిర్వహిస్తున్న తులసి (27) అక్కడికక్కడే మతి చెందింది. కారు సోమల మండలం తహశీల్దార్‌దిగా గుర్తించినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో దొరస్వామి (55) తీవ్ర గాయాలు పాలయ్యాడు, అతనిని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మహిళ మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రతాపరెడ్డి తెలిపారు.

రానున్న ఎన్నికలలో సైనికుల్లా పనిచేయాలి



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేసి జగనన్నను మరొకసారి ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఎస్ఆర్.పురం ఎస్ఎల్వి కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి సచివాలయ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు సచివాలయం కన్వీనర్లకు 10 లక్షల రూపాయలతో జీవిత బీమాకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికలలో సైనికుల పనిచేసే జగనన్న ముఖ్యమంత్రి చేయాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.